


RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 259 | 12 ఫిబ్రవరి 2025 | వెల -1 | పేజీలు -8

## చంద్రయాన్-3 ల్యాండ్ అయిన 'శివశక్తి' పాయింట్ వయసు 370 కోట్ల సంవత్సరాలు!

ఢిల్లీ




2023, ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ తాజాగా ఈ ప్రదేశం భౌగోళిక మ్యాప్‌ను రూపొందించిన ఇండియన్ ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ ఈ ప్రదేశం 370 కోట్ల సంవత్సరాలకు పూర్వం ఆవిర్భవించి ఉంటుందని అంచనా అదే సమయంలో భూమిపై పురుడు పోసుకున్న జీవం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 మిషన్‌లో భాగంగా 2023, ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ

2

# ప్రజల బాధలు ఓపికతో వినండి

- కార్యదర్శుల సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- మన ప్రవర్తన చాలా ముఖ్యం
- మనం ప్రజల సేవకులం అనే భావనతోనే సత్ఫలితాలొస్తాయి
- పింఛన్లు పంపిణీ చేస్తున్నా కొందరి ప్రవర్తనతో చెడ్డపేరు - ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు







2

## ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోల్చితే ఏపీ లిక్కర్ స్కాం 10 రెట్లు పెద్దది




## లోక్ సభలో సీఎం రమేశ్

- లోక్ సభలో జీరో అవర్ లో ఏపీ లిక్కర్ స్కాం అంశాన్ని ప్రస్తావించిన ఎంపీ రమేశ్
- 2019-24 మధ్య కాలంలో లిక్కర్ పాలసీ మార్చారని ఆరోపణ

2

ఢిల్లీ


## అన్ని సేవలూ వాట్సాప్‌లోనే కల్పించండి

- ఆ దిశగా చర్యలు తీసుకోండి
- రాబోయే రోజుల్లో పనుల కోసం ప్రజలు కార్యాలయాలకు రావాల్సిన అవసరముండదు
- అన్ని సేవలూ వాట్సాప్‌లోనే కల్పిస్తాం
- యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడండి
- ప్రభుత్వ శాఖలు తమ సర్వర్ కెపాజిటీ పెంచుకోవాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన
- వారం రోజుల్లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 2.64 లక్షల లావాదేవీలు

అమరావతి:

రాబోయే రోజుల్లో ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా, ప్రభుత్వ సేవలన్నీ కూడా వాట్సాప్‌లోనే అందుబాటులో ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఈ దిశగా అన్ని శాఖలు తమ బ్యాక్ ఎండ్ మెకానిజం సమర్థవంతంగా ఉండేలా

2




## విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించా: పురందేశ్వరి

- ఢిల్లీలో కేంద్రమంత్రి కుమారస్వామితో పురందేశ్వరి భేటీ
- స్టీల్ ప్లాంట్ అంశం ప్రస్తావించానని వెల్లడి
- ప్లాంట్ ఉద్యోగులకు ప్రతి నెల జీతాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారని వివరణ



2

## జేఈఈ మెయిన్ మొదటి సెషన్ ఫలితాలు విడుదల...

- ఇద్దరు తెలుగు విద్యార్థులకు 100 పర్సంటైల్
- గత నెల 22 నుంచి 29 వరకు జేఈఈ మెయిన్ తొలి సెషన్ పరీక్షలు
- 14 మంది విద్యార్థులకు 100 పర్సంటైల్

అమరావతి




2

## ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలి

- ఆర్థికేతర ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదు
- అధికారులకు ముఖ్యమంత్రి
- నారా చంద్రబాబు నాయుడు ఆదేశం

2




## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దేవాలయాల పర్యటన...

### ఈ నెల 12, 13, 14 తేదీల్లో

తమిళనాడు

దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన... జ్వరం నుంచి కోలుకున్న పవన్... ఈ నెల 12, 13, 14 తేదీల్లో కేరళ, తమిళనాడులోని అనంత పద్మనాభ స్వామి, మధుర మీనాక్షి, శ్రీ పరుస రామస్వామి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తై సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాల సందర్శన... సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా పవన్ కల్యాణ్ పర్యటనకు ప్రాధాన్యత



# ప్రజల బాధలు ఓపికతో వినండి

అమరావతి:

ప్రజలు తమ వద్దకు వచ్చినప్పుడు వారి బాధలు, సమస్యల గురించి అధికారులు, సిబ్బంది ఓపిగ్గా వినాలని అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సచివాలయంలో పబ్లిక్ పెర్సెప్షన్‌పై సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాంశు శుక్లా ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపైన సీఎం స్పందిస్తూ ప్రభుత్వంలో కొంతమంది అధికారులు, సిబ్బంది ప్రజలతో ప్రవర్తించే తీరు వల్ల చెడ్డ పేరు వస్తోందన్నారు. పింఛన్లు పంపిణీకి మనం రెండు రోజులు సమయం పెట్టుకున్నామని, అయితే పింఛన్ల పంపిణీలో కొంతమంది లబ్దిదారులతో దురుసుగా ప్రవర్తించడం, దబాయించడం లాంటి ఫిర్యాదులు తమ దృష్టికి వస్తున్నాయని, దీనివల్ల మనం మంచి చేస్తున్నా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే అవకాశముందన్నారు. ముందు మన ప్రవర్తనలో మార్పు రావాలన్నారు. మనందరం ప్రజలకు జవాబుదారీ అనేది గుర్తుంచుకోవాలని తెలిపారు. మన ప్రజలకు సేవ చేయడానికున్నామనే భావన మనలో ఉన్నప్పుడు ప్రజలతో మనం ప్రవర్తించేర తీరు ఒకలా ఉంటుందని, అలా కాకుండా ఇక్కడ నాదే పెత్తనం అనే ధోరణితో ఉంటే మన ప్రవర్తన, సమస్యల పరిష్కరించే తీరే భిన్నంగా ఉంటుందన్నారు. మన వద్దకు వచ్చిన వారు తెచ్చిన సమస్యల్లో కొన్ని మనం పరిష్కరించేవి ఉంటాయి, కొన్ని మనం పరిష్కరించలేనివి కూడా ఉంటాయి, అయితే వాటన్నిటికంటే ముందు ముందు ప్రజలు మన వద్దకు వచ్చినప్పుడు వారి బాధలు, వారి సమస్యలను ఓపిగ్గా వినడం ప్రధానమన్నారు. అధికారుల పనితీరు అంచనా వేయడంలో వారి ప్రవర్తన కూడా చాలా కీలకంగా ఉంటుందని, దీన్ని గుర్తుంచుకుని అందరూ పనిచేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనుల పట్ల ప్రజల్లో ఉన్న సంతృప్తిని మదింపు వేయడానికి ఒక వినూత్న పద్ధతిని అమలు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో బిగ్ డేటా వచ్చాక ఏ ఫంక్షనరీ ఏ విధంగా పని చేస్తున్నారని, లోపాలు ఎక్కడున్నాయనేది మనకు ఒక అంచనా వస్తుందన్నారు. మనందరం ప్రజలకు జవాబుదారి అనేది గుర్తుంచుకోవాలన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించా: పురందేశ్వరి

ఢిల్లీ

రాజమండ్రి ఎంపీ, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నేడు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో భేటీ అయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలపై కేంద్ర మంత్రితో చర్చించానని వెల్లడించారు. ఉద్యోగులకు ప్రతి నెల జీతాలు అందేలా చూస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ భేటీలో కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పురందేశ్వరి... కుమారస్వామికి వినతి పత్రం కూడా సమర్పించారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలు, ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు.

## అన్ని సేవలూ వాట్సాప్‌లోనే కల్పించండి

చూసుకోవాలన్నారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో వాట్సాప్ గవర్నెన్స్‌పై ఇచ్చిన ప్రజెంటేషన్‌పైన సీఎం మాట్లాడుతూ అధికారులకు పలు మార్గదర్శకాలు చేశారు.

వాట్సాప్ గవర్నెన్స్‌లో ప్రస్తుతం ఇస్తున్న సేవల సంఖ్య పెంచాలన్నారు. ప్రస్తుతం 161 సేవలిస్తున్నామని, రాబోయే 45 రోజుల్లో 500 సేవలు కల్పించే అవకాశాన్ని పరిశీలించాలని, అలాగే రాబోయే మూడు లేదా ఆరు నెలల్లో ప్రభుత్వానికి సంబంధించిన అన్ని సేవలు కూడా వాట్సాప్‌లోనే ప్రజలు పొందేలా యంత్రాంగం సన్నద్ధం కావాలన్నారు. దీన్ని ఏ స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్లాలంటే ప్రభుత్వం నుంచి ఏదైనా ఒక బిల్లు రాలేదంటే ప్రజలు దాన్ని స్కాన్ చేసి లేదా దాని వివరాలను వాట్సాప్‌లో పొందుపరిస్తే దాన్ని పరిశీలించి మనం క్లియర్ చేసేంత స్థాయికి తీసుకెళ్లాలన్నారు.

ప్రజలు తమకు ప్రభుత్వం నుంచి ఏ పని కావాలన్నా కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగే పద్ధతికి స్వస్తి పలికి, అసలు వాళ్లు ఏ కార్యాలయానికి రావాల్సిన అవసరమే లేకుండా కేవలం వాళ్ల చేతిలోని సెల్‌ఫోన్ ద్వారానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కావాల్సిన సేవలు పొందేలా చేయడమే తమ ఆశయమన్నారు. దీనికి అనుగుణంగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులు ఆర్టీసీ బస్సు జీపీఎస్ ట్రాకింగ్ కూడా తమ వాట్సాప్‌లోనే చూసుకునే సదుపాయం కల్పించాలన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్‌లోకి టీటీడీ

వాట్సాప్ గవర్నెన్స్‌లోకి టీటీడీ సేవలను కూడా తీసుకువస్తామని చెప్పారు. ఇవే కాకుండా అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రైల్వే టికెట్లు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులు పొందే సదుపాయం కల్పిస్తామన్నారు. సినిమా టికెట్లు కూడా వాట్సాప్ ద్వారా పొందే సదుపాయం కల్పించే అంశం కూడా పరిశీలించాలన్నారు. కేవలం ఇవే కాకుండా ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయాన్ని కూడా ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే సేకరించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను మనం విస్తృతంగా అమలు చేస్తున్న ఈ తరుణంలో కొంతమంది కావాలని విమర్శలు చేసేవారుంటారని, ఎక్కడా ఎలాంటి లోపాలకు తావివ్వకుండా ప్రతి శాఖ కూడా సైబర్ సెక్యూరిటీ పటిష్ఠంగా అమలు చేయాలని సూచించారు. ఐటీ శాఖ దీనిపైన ప్రత్యేకంగా పనిచేయాలన్నారు. వాట్సాప్‌లో క్యూ ఆర్ కోడ్, లేదా పౌరుల ఆధార్ అథంటికేషన్ కోరే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు.

వాట్సాప్‌కు అనూహ్య స్పందన

వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. ఫిబ్రవరి 4వ తేదీ నుంచి కేవలం వారం రోజుల్లోపే 2,64,555 లావాదేవీలు జరిగాయి. ఇందులో 41 శాతం (1,10,761) ఆర్థిక లావాదేవీలు, 43.1 శాతం (1,14,119) సమాచారం కొరకు ఉపయోగించారు. ఈ వారం రోజుల్లోనే వాట్సాప్ ద్వారా ప్రభుత్వ విభాగాలు, ఆయా సంస్థలు రూ.54.73 లక్షలు వసూలు అయ్యాయి. అత్యధికంగా విద్యాశాఖలో 82,938 ట్రాన్సాక్షన్స్ జరిగాయి. వాట్సాప్‌లో 85 శాతం ట్రాన్సాక్షన్స్ విజయవంతంగా పూర్తి అయ్యాయి. 35 శాతం సర్వర్ స్పీడు సమస్య కారణంగా విఫలమయ్యాయని ఆయా శాఖలు తమ సర్వర్ స్పీడు పెంచుకోవాలని ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ కోరారు.

## ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలి

అమరావతి:

ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సు ప్రక్రియ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా వివిధ శాఖల్లో ఈ-ఆఫీసు ఫైళ్ల క్లియరెన్సు జరుగుతున్న క్రమం గురించి ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలన్నారు. ఫైళ్లు ఎక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకుని, ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్ల త్వరితగతిన పరిష్కారం చేయాలని సూచించారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, సంవత్సరం వరకు ఉంచుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటు మూడు రోజుల్లోనే ఫైళ్ల క్లియరెన్సు అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈఓ తెలిపారు. మరికొన్ని శాఖల్లో ఫైళ్ల ఆలస్యం అవుతున్నాయని చెప్పారు.

# చంద్రయాన్-3 ల్యాండ్ అయిన 'శివశక్తి' పాయింట్ వయసు 370 కోట్ల సంవత్సరాలు!

ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా ల్యాండ్ అయింది. దీంతో చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. అలాగే, చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న తొలి దేశంగానూ రికార్డులకెక్కింది. విక్రమ్ ల్యాండర్ దిగిన ప్రదేశానికి 'శివశక్తి' అని భారత్ నామకరణం చేసింది. ఈ నేపథ్యంలో ఈ శివశక్తి ప్రాంతానికి సంబంధించి ఆశ్చర్యకరమైన విషయాలు వెల్లడయ్యాయి. భూమిపై జీవం ఆవిర్భవించడానికి ముందే ఈ ప్రాంతం ఆవిర్భవించిందని ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారు. చంద్రుడి దక్షిణ ధ్రువానికి దగ్గరగా ఉన్న ఈ ప్రాంతానికి సంబంధించిన తొలి భౌగోళిక పటాన్ని 'ఇండియన్ ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ' బృందం రూపొందించింది.

ఈ పటాన్ని విశ్లేషించిన శాస్త్రవేత్తలు ఇది 370 కోట్ల సంవత్సరాల పూర్వం ఏర్పడి ఉంటుందని అంచనా వేశారు. భూమిపై తొలి జీవ రూపాలు కూడా అదే సమయంలో ఆవిర్భవించాయి. భౌగోళిక మ్యాపింగ్ అనేది ఓ ప్రాథమిక ప్రక్రియ అని ల్యాబొరేటరీ బృందం పేర్కొంది. ఈ అధ్యయనానికి సంబంధించిన వివరాలు 'సైన్స్ డైరెక్ట్' మ్యాగజైన్‌లో ప్రచురితమయ్యాయి.

## ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోల్చితే ఏపీ లిక్కర్ స్కాం 10 రెట్లు పెద్దది

బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ఇవాళ లోక్ సభ జీరో అవర్ లో కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో భారీ లిక్కర్ స్కాం జరిగిందని అన్నారు. రూ.2,500 కోట్ల ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోల్చితే ఏపీ లిక్కర్ స్కాం 10 రెట్లు పెద్దది అని వెల్లడించారు. 2019-2024 మధ్య కాలంలో మద్యం విధానాన్ని మార్చారని ఆరోపించారు. ప్రైవేటు దుకాణాలను మద్యం అమ్మకాల బాధ్యతల నుంచి తప్పించి, ఆ బాధ్యతను ప్రభుత్వ దుకాణాలకు అప్పగించారని సీఎం రమేశ్ వివరించారు. ఐదేళ్లలో రూ. లక్ష కోట్లకు పైగా అమ్మకాలు జరిగాయని తెలిపారు. మొత్తం లావాదేవీలు పూర్తిగా నగదు రూపంలోనే జరిగాయని, ఒక్కటి కూడా డిజిటల్ ట్రాన్సాక్షన్ జరపలేదని అన్నారు. ఉద్యోగులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకున్నారని తెలిపారు.

# జేఈఈ మెయిన్ మొదటి సెషన్ ఫలితాలు విడుదల...

ఏపీకి చెందిన మనోజ్ఞ, తెలంగాణకు చెందిన బనిబ్రతకు 100 పర్సంటైల్

అఖిల భారత స్థాయిలో ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ మెయిన్ మొదటి సెషన్ ఫలితాలు నేడు విడుదలయ్యాయి. దేశవ్యాప్తంగా 14 మంది విద్యార్థులు 100 పర్సెంటైల్ సాధించారు. అమ్మాయిల విభాగంలో ఏపీకి చెందిన గుత్తికొండ మనోజ్ఞకు 100 పర్సంటైల్ వచ్చింది. తెలంగాణ విద్యార్థి బనిబ్రత మజీ కూడా 100 పర్సంటైల్ సాధించాడు. మొదటి సెషన్ ఫలితాలకు %ట్టీజూ://ఱవవఎఎఱఅ.అ్‌a.అఱఎ.ఱఅ%/ వెబ్ పోర్టల్ ను సందర్శించాలి.

ఈ ఏడాది జనవరి 22 నుంచి 29 వరకు జేఈఈ మెయిన్ పరీక్షలు నిర్వహించడం తెలిసిందే. జేఈఈ మెయిన్ మొదటి సెషన్ పరీక్షకు 9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. కాగా, ఏప్రిల్ 1 నుంచి 8వ తేదీ వరకు జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్ష జరగనుంది. కాగా, రెండు సెషన్ల నుంచి 2.5 లక్షల మంది విద్యార్థులను జేఈఈ అడ్వాన్స్ కు ఎంపిక చేస్తారు.


# గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం...

## 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదు :

## సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్

అమరావతి

గిరిజన జాతుల అస్తిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని మేము బలంగా నమ్ముతున్నాము. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మేము నిరంతరం పనిచేస్తున్నాం. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించాము. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నాము.




ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తేవడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశాం. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యింది. దాని పునరుద్ధరణకు మేము కృషి చేస్తాము. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం మాకు ఏమాత్రం లేదు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని... అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజన సోదరులను కోరుతున్నా. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని ప్రకటిస్తున్నాము.

# పూడిమడక మెరైన్ పోలీస్ స్టేషన్, అచ్యుతాపురం,రాంబిల్లి పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఐ జి గోపీనాథ్ జెట్టి

అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)









అచ్యుతాపురం రాంబిల్లి పోలీస్ స్టేషన్లతో పాటు పూడిమడక మెరైన్ పోలీస్ స్టేషన్ ను డి ఐ జి గోపీనాథ్ జెట్టి మంగళవారం ఆర్కేస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వెంట ఎస్పీ తుహిన్ సిన్హా కూడా ఉన్నారు.మాఘ పౌర్ణమి సందర్భంగా భక్తులు జాగరణ చేసి సముద్ర తీరంలో పుణ్య స్నానాలు ఆచరించి సమీపంలో ఆలయాలను సందర్శించుకునే సందర్భంగా ఎవరికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.అనకాపల్లి జిల్లా పోలీసులు, మెరైన్ పోలీసులు, భక్తుల భద్రత మరియు బందోబస్తు విధులు, వాహనాలు పార్కింగ్ తదితర అంశాలపై ఏ విధమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నది అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. గజ ఈతగాళ్లను, బోట్లను ఏర్పాటు చేసి పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా ప్రజల భద్రతకు హెచ్చరికలు జారీ చేయడం, సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల నిఘా ద్వారా పర్యవేక్షించాలన్నారు. సంస్కృతిక కార్యక్రమాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ వి.విష్ణు స్వరూప్, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్, రాంబిల్లి ఇన్స్పెక్టర్ సి.హెచ్.నర్సింగరావు మరియు పూడిమడక మెరైన్ ఇన్స్పెక్టర్ సింహాద్రి నాయుడు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘగర్ ప్యాక్టరి రైతులు పట్ల కూటమి నాయకులు మొసలి కన్నీరు...

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న.

మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

గోవాడ ఘగర్ ప్యాక్టరి రైతులు పట్ల కూటమి నాయకులు మొసలి కన్నీళ్లు కారూస్తు రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు.మంగళవారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు.ఘగర్ ప్యాక్టరి రైతులు పరిస్థితి రోజు రోజుకు అద్వాన్నంగా తయారు అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.కష్టాల్లో ఉన్న రైతులను కార్మిలను ఆదు కోవసింది పోయి అదికారంలో ఉన్న కూటమి నాయుకులే రైతులు,కార్మికులు సమస్యలు పట్ల మొసలి కన్నీరు కారుస్తూ ఉద్యమాలు చేపడుతామని రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అగ్రహారం వ్యక్తం చేశారు.ఎన్నికలు హమిల్లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ జిల్లా లోని అన్ని ఘగర్ ప్యాక్టరిలు ఆదుని కరిస్తామని పూర్వ వైభవం తీసుకు వస్తామని రైతులను ఆదు కుంటామని రైతు ఓట్లు తో గెలిచి ఇప్పుడు నోటికి స్టిక్టర్ అంటించుకున్నారని విమర్శించారు. కూటమిలో భాగస్వామ్య పక్షమైన చోడవరం జనసేన ఇంచార్జ్ పివియస్ఎన్.రాజు రైతులను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని తెలిపారు. ఉ పముఖ్యమంత్రి,పవన్ కల్యాణ్ దృష్టికి ఘగర్ ప్యాక్టరి సమస్యలు తీసుకోని వెళ్లి పరిష్కారం చేస్తామని మొన్నటి వరకు పవన్ కల్యాణ్ కు సమస్యలు తెలియ జేసినట్లు పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు ప్రకటనలు చేసి ఇప్పుడు రైతులు సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఉద్యమాలు చేస్తామని ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు.మరోవైపు బిజెపి బాగస్వామ్య పక్ష రైతుసంఘాలు ఘగర్ ప్యాక్టరి ఆదుకోవాలని రైతులకు న్యాయం చేయాలని ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు.అంటే అదికారంలో ఉన్నది ఎవరు! ఉద్యమాలు చేస్తున్నది ఎవరు? పరిష్కారం చేయవలసింది ఎవ్వరు? అని వెంకన్న ప్రశ్నించారు? రైతులు అమాయకాత్వన్ని అసారాగ తీసుకోని రైతులను మోసం చేయాలని కూటమి నాయకులు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రైతులన్న,రైతు సమస్యలన్న ప్రభుత్వానికి లెక్కె లెదన్నారు.గత సంవత్సరం చేరుకు వేసిన రైతులకు నేలలు తరబడి పని చేసిన కార్మికులు భకాయి చేల్లించడానికి అతి గతి లేదన్నారు.రోజులు తర బడి రైతులు ప్యాక్టరి బైట చేరుకు బల్లుతో నిద్ర హరాలు మాని పడిగాపులు కాయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు నాటకాలు కట్టి పెట్టి రైతు కార్మికులు సమస్యలు పరిష్కరించాలని రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఫ్యాక్టరీని ఆదుకరించి పూర్వం వైభవం తీసుకు రావాలని లేదంటే రైతులు అగ్రహనికి గురికాక తప్పదని వెంకన్న హెచ్చరించారు.

# ఎం. కోడూరు మోదమ్మకు కేజీ పావు వెండి విరాళం..

మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




మండలంలోని ఎం.కోడూరు గ్రామ దేవత మోదకొండమ్మ అమ్మవారికి జాలంపల్లి గ్రామానికి చెందిన గొర్లి శ్రీనివాసరావు, కొండాజీ దంపతులు కుమారులు అనుదీప్, శ్రీలత దంపతులు దిలీప్, శేషు దంపతులు అర కిలో వెండి, అలాగే ఎం. కోడూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్సై పోతిన వెంకటరమణ,త్రివేణి దంపతుల కుమార్తెలు లక్ష్మిప్రసన్న,సౌజన్యలు పావు కిలో వెండిని, అలాగే అదే గ్రామానికి చెందిన కొప్పిశెట్టి రాజకుమార్, లక్ష్మి దంపతులు అర కిలో వెండిని అమ్మవారి ఇరు ప్రక్కల ఉండే సింహం బొమ్మలను తయారు చేయించి మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్,గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావుకు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పడాల అప్పలనాయుడు, ముమ్మిన రమణ బాబు,కలిమి గోపాల్,మజ్జి మహేష్, బొడ్డు నానాజీ,పోతిన జగదీష్, జొన్నపల్లి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాధవ స్వామి తీర్థం

## ముత్యాలమ్మపాలెం సముద్ర తీరాన - పెద్ద ఎత్తున ఏర్పాట్లు..

పరవాడ,( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



మండలంలోని ముత్యాలమ్మపాలెం సముద్ర తీరాన వెలసిన మాధవ స్వామి తీర్థం ఈ నెల 12 తేదీ బుధవారం వైభవంగా జరగనుంది. దీనికి సంబంధించి ఆలయ కమిటి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చెటసారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ఆలంకరణ చేసారు. భక్తులు సౌకర్యార్ధం విశాఖపట్నం, అనకాపల్లి నుండి ప్రత్యేక ఆర్టీసి బస్సులు వేశారు. ముత్యాలమ్మపాలెం తీరం వెంబడి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసామని, తీరం లో పుణ్య స్నానాలు అచరించే సమయంలో ప్రమాదాలు జరగకుండా గజఈతగాళ్లను నియమించామని పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్ తెలిపారు. పౌర్ణమి సమయం లో కెరటాల ఉధృతి ఎక్కువగా ఉంటుందని, పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు జాగ్రత్త లు పాటించాలని విష్ణు స్వరూప్ సూచించారు.




# ఏపీ లిక్కర్ స్కాంపై పార్లమెంట్ లో ప్రస్తావించిన అనకాపల్లి ఎం.పీ సి.ఎం రమేష్

అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




మంగళవారం లోకసభలో జీరో అవర్లో ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశాన్ని పార్లమెంట్ లో అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సీఎం రమేష్ ప్రస్తావించారు.ఆంధ్రప్రదేశ్ లో 2019 వైయస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మద్యం దుకాణాలు ప్రైవేట్ నుండి ప్రభుత్వ మద్యం దుకాణాలు గా మార్చి వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని తెలిపారు.మద్యం దుకాణాల్లో వైయస్ఆర్సీపీ హయాంలో కాంట్రాక్ట్ పద్ధతుల్లో ఉద్యోగస్తులను నియమించి ఐదేళ్ల కాలంలో దాదాపు ఒక లక్ష కోట్లు అమ్మకాలు జరిగితే మొత్తం నగదు రూపంలో తీసుకున్నారని ఒక్క రూపాయి కూడా డిజిటల్ గా తీసుకోలేదు అన్నారు.ఢిల్లీ లో జరిగిన లిక్కర్ స్కామ్ కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో 10 రెట్ల పెద్ద స్కామ్ అని దాదాపు ముప్పై వేల కోట్ల రూపాయలు స్కామ్ జరిగిందని ఆరోపించారు.వైసీపీ హయాంలో మద్యం దుకాణలులో మద్యం అమ్మకాలు కేవలం నగదు రూపంలోనే మాత్రమే జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇన్ని కోట్ల రూపాయలు అమ్మకాలు లో ఒక్కటి కూడా డిజిటల్ గా లావాదేవీ జరిగిన దాఖలాలు లేవు అని కొన్ని వేల కోట్లు రూపాయలు దారి మళ్లించారని గత ప్రభుత్వం లో జరిగిన లిక్కర్ స్కాంపై విచారణ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# అసంఘటిత రంగ కార్మికుల ఉచిత నమోదు సద్వినియోగం చేసుకోవాలి.



మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

మండలంలోని ఉన్న వ్యవసాయరంగ కార్మికులు, ఆశావర్కర్లు, వలసకార్మికులు, ఇళ్లల్లో, దుకాణాలలో పనిచేయు కార్మికులు భవన నిర్మాణ కార్మికులు, కొరియర్ బాయ్స్, తోపుడు బండి వర్తకులు ఇలా కార్మికులు ప్రతి ఒక్కరు అసంఘటిత రంగ కార్మికుల ఉచిత నమోదును సద్వినియోగం చేసుకోవాలిని ఎంపీడీవో కొంకి అప్పారావు తెలిపారు. 16 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలు వరకు అర్హులని ఈ వెబ్ సైట్ సమీప గ్రామవార్డు సచివాలయం, మీసేవ కేంద్రాల్లో స్థానిక లేబర్ ఆఫీస్లో సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చునని అన్నారు.

# అసంఘటిత రంగ కార్మికుల ఉచిత నమోదు సద్వినియోగం చేసుకోవాలి.

మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



మండలంలోని ఉన్న వ్యవసాయరంగ కార్మికులు, ఆశావర్కర్లు, వలసకార్మికులు, ఇళ్లల్లో, దుకాణాలలో పనిచేయు కార్మికులు భవన నిర్మాణ కార్మికులు, కొరియర్ బాయ్స్, తోపుడు బండి వర్తకులు ఇలా కార్మికులు ప్రతి ఒక్కరు అసంఘటిత రంగ కార్మికుల ఉచిత నమోదును సద్వినియోగం చేసుకోవాలిని ఎంపీడీవో కొంకి అప్పారావు తెలిపారు. 16 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలు వరకు అర్హులని ఈ వెబ్ సైట్ సమీప గ్రామవార్డు సచివాలయం, మీసేవ కేంద్రాల్లో స్థానిక లేబర్ ఆఫీస్లో సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చునని అన్నారు.

# కౌలు రైతుల రక్షణ - సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలి

## కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షు తాటిపాముల రాంబాబు

పెంటపాడు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

భూ యజమానులు తమ కుటుంబ సభ్యులకి,తమ చెప్పుచేతలలో ఉన్న వారికి,బినామీదారులకు గుర్తింపు కార్డులు ఇప్పించుకుంటున్నారని, ఇటువంటి పరిస్థితుల్లో వడ్డీ వ్యాపారస్తుల కనుసన్నల్లోనే కౌలు సేద్యం జరుగుతుందని,సంఘం జిల్లా అధ్యక్షులు తాటిపాముల రాంబాబు పేర్కొన్నారు. రైతులు మరియు కౌలు రైతుల సమస్యలపై మంగళవారం పెంటపాడు మండలం తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ ఏడిద కోట శ్రీనివాస్ కు రైతులు మరియు కౌలు రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారని, కోస్తా ప్రాంతాల్లో 80 నుండి 90 శాతం, రాయలసీమలో 60 శాతం, ఉత్తరాంధ్రలో 70 శాతం కౌలు వ్యవసాయం కొనసాగుతుందని ఆయన అన్నారు. పండించిన పంటలకు మద్దతు ధరలు దక్కకపోవడంతో సాగుభారాలు పెరిగి,అప్పుల్లో కూరుకుపోయి తీర్చే మార్గం లేక కౌలు రైతులు అతి చిన్న వయసులోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎనిమిది నెలల కాలంలో 97 మంది పైగా రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇందులో 70 నుంచి 80% కౌలు రైతులే ఉన్నారని ఆయన అన్నారు. వ్యవసాయ సంక్షోభం నుండి అన్నం పెట్టే అన్నదాతలైన రైతులను అన్ని రకాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వంకా అప్పారావు, ఉయ్యూరి సత్యనారాయణ, దిద్దే నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సు

భీమవరం:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)





భీమవరం డిఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం బి.టెక్ చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సును కళాశాల యాంటి రాగ్గింగ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో నిర్వహించటం జరిగింది . ఈ సదస్సుకు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా .ఏ .రామలింగేశ్వరరావు శ్రీహరికోటలోని ఇస్రోలోని స్పేస్ డిపార్ట్మెంట్ లో 38 ఏళ్లపాటు గా పనిచేసి పదవీ విరమణ చేసినా అనంతరం పర్సనాలిటీ డెవలప్మెంట్ ట్రైనర్ మరియు కౌన్సెలర్గా వివిధ కళాశాలకు వెళ్ళి సదస్సులను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు ) గారు మాట్లాడుతూ "అపజయాలను విజయంగా మార్చుకొని విజేతలు కావాలి" అని విద్యార్థులకు ప్రేరణ నిచ్చారు. హౌవ్యక్తిత్వ వికాసం ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం,సృజనాత్మకత,కెరీర్ గైడెన్స్ ,టైం మేనేజ్మెంట్ ,మంచి విలువలు పెంపొందుతయాని అని ,విద్యార్థుల అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతారని అన్నారు డాక్టర్ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ జీవితంలో ఏ రంగంలోనైనా ముందుకు సాగాలంటే క్రమశిక్షణ చాలా ముఖ్యమైన అంశమని , స్వీయ క్రమశిక్షణ తో వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకోవాలని, జీవితంలో, వ్యక్తిత్వ వికాసంలో, లక్ష్యాల్లో, సంస్కృతి, విలువలు, విశ్వాసాలు ప్రధానపాత్ర వహిస్తాయి అని , ఆ తర్వాత ఆత్మ విశ్వాసం, మానవ ప్రయత్నం, సాహసం, ధైర్యం, సకాలంలో నిర్ణయాలు తీసుకోవడం మొద ల్కెనవి మన వ్యక్తిత్వ వికాసం నిర్దేశిస్తాయి అని అన్నారు. ప్రముఖ రచయిత, మోటివేషనల్ ట్రైనర్, ఇన్ఫ్లుయెన్సర్, విద్యావేత్త డా .కలిదిండి సుబ్బరాజు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. ప్రిన్సిపాల్ డా .యం అంజాన్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రభావవంతమైన కమ్యూనికేషన్ స్కిల్స్ అభ్యసించండిహౌఅని వ్యక్తిత్వ వికాసంలో కమ్యూనికేషన్ ఒక ప్రాథమిక అంశం అన్ని మౌఖిక ప్రభావవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి దృష్టి పెట్టాలి అన్నారు. కోఆర్డినేటర్ డా జి జి రత్నం మాట్లాడుతూ కమ్యూనికేషన్ నైపుణ్యాలు,ఆత్మవిశ్వాసం భావోద్వేగ మేధస్సు,నాయకత్వ నైపుణ్యాలు,సానుకూల దృక్పథం మరియు మనస్తత్వం ఇలాంటి విలువలు విద్యార్థు పెంపొందించుకోవడం వల్ల మంచి లక్షణాలు కలిగివుంటారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# టిడిపి ఆఫిసుపై దాడి లో అక్రమకేసు పెట్టించిన రెడ్ బుక్ దారులపై చర్యలు తీసుకొని సత్యవర్ధన్ కు రక్షణ కల్పించండి రాష్ట్ర గౌర్నర్ కి లేఖ గన్నవరం జడ్పీటీసి అన్నవరపు ఎలిజబెత్ రాణి.

గన్నవరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



గన్నవరం టీడీపీ ఆఫిస్ పై దాడి కేసులో అక్రమంగా పెట్టిన రెడ్డ్ బుక్ కుట్ర దారులపై చర్యలు తీసుకోని సత్యవర్ధన్ కు రక్షణ కల్పించాలని రాష్ట్ర గౌవర్నర్ గారికి లేఖ పంపుతున్నాట్లు గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి తెలిపారు. గత ఫిబ్రవరి నెలలో జరిగిన ఘటనను అనంత్రం ఆధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెడ్డ్ బుక్ ఆదేశాల ప్రకారం కుట్రతో ఒక దళిత టీడీపీ ఆఫీస్ ఉద్యోగి సత్యవర్ధన్ ను పోలీస్ లు భయపెట్టి అతను అక్కడ లేఖ పోయిన సాక్షి సంతకంమే అని పెట్టించుకొని తానే పిర్యాదు దారుడు అని ఎప్ ఐ ఆర్ నమోదు చేసారు. ఇది గ్రహించిన సత్యవర్ధన్ నిన్నా విజయవాడ సి బి ఐ జ్యూడిషియల్ కోర్టులో న్యాయమూర్తికి ఈ ఘటనతో నాకు సంబంధం లేదని ఆపీడవిట్ ఇచ్చినది మీడియా ద్వారా ప్రజలందరు చూసారు. ఇందుకు కారకులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గౌవర్నర్ గారికి లేఖలో పంపాను అన్నారు.

ఈ అక్రమ కేసువలన వైస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలును ఇప్పటికే అన్యాయంగా కొందరిని అరెస్టు చేసి నెలలు తరబడి జైలులో నిర్భందించారు మొదట 44 మందితో కట్టిన కేసు కక్షతో మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశి మోహన్ గారిని 71 వ ముద్దాయిగా ఇరికించి ఇంకా పేర్లు ఉన్నాయి అని 94 మంది దాకాచేర్చినట్లు చెపుతున్నారు. కొందరి నాయుకుల పిల్లలు చదుకుంటున్నా విద్యార్థులను అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేశారు. వారి జీవితాలను పాడు చేస్తున్నారు. వైస్సార్సీపీ నాయుకులు కార్యకర్తలు ఈ కేసులకు భయపడి భార్య పిల్లలను వదిలి గత ఏడు నెలల నుండి అనేక ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. ఈ నిర్భందంతో కొందరు కూటమి నాయుకులు శునకానందం పొందావచ్చేమో కానీ అది శ్వస్వితం కాదని మీకు వడ్డీతో సహా ముడుతుందని ఆమే హెచ్చరించారు. ప్రజలకు అబద్ధపు వాగ్దానాలచెప్పి అధికారంలోకి వచ్చి ఒక్క హామీ కూడా అమలు చేయకుండా రెడ్ బుక్ పరిపాలన చేస్తున్నారు. వైస్సార్సీపీ నాయుకులు కార్యకర్తల మీద దాడులు, దౌర్జన్యలు, అరెస్టులు, జైలు కి పంపటానికే మీకు 8 నెలలు పట్టింది. త్వరలోనే ప్రజలు విద్యుత్, విద్యార్థుల పీజు రిమాబార్స్, ధరలు పేరుగుదల, ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రభుత్వం పై తిరుగుబాటు చేయటానికి సిద్ధంగా ఉన్నారని, తొందరలోనే మా నాయుకులు మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డిగారు. గన్నవరం నియోజకవర్గం మాజీ యమ్ యల్ ఏ వల్లభనేని వంశి మోహన్ గారు వస్తున్నారు ప్రజలకు అండగా నిలుస్తారు అని ఆమే అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ మహిళా కార్యదర్శి సురెడ్డి శ్రీమణి గారు,పద్మ, నాగమణి, మెరిమ్మ, వైష్ణవి, రజిని, పూజిత గార్లు తదితరులు పాల్గొన్నారు.

# రైలు కిందపడి భార్యాభర్తలు ఆత్మహత్య

ఉంగుటూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ఏలూరు జిల్లా ఉంగుటూరులో దారుణం చోటుచేసుకుంది. ఆర్థిక సమస్యలతో భార్యాభర్తలు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పురపాలక పరిధిలోని తాళ్ల ముదునూరుపాడుకి చెందిన తాడి వెంకట రమణారెడ్డి (60) తాడి విమలాదేవి (52) దంపతులు సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం నుంచి ఉంగుటూరు వచ్చారు. జాతీయ రహదారి పక్కన ద్విచక్ర వాహనాన్ని నిలిపి రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లారు. రాత్రి 12 గంటల సమయంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. తాడేపల్లిగూడెం రైల్వే సీఐ సోమరాజు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను తాడేపల్లిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు

# వైభవంగా అంకమ్మతల్లి గ్రామోత్సవం

బాపులపాడు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



బాపులపాడు మండలం బిళ్లనపల్లి గ్రామంలోని అంకమ్మ తల్లి అమ్మవారి వార్షిక తిరునాళ్ల లో భాగంగా రెండో రోజైన మంగళవారం అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రాతఃకాల అర్చన, సుప్రభాతసేవ నిర్వహించిన ఆలయ అర్చకులు సాయి వేణు శర్మ అనంతరం కుంకుమ పూజ, ఆకుపూజలను శాస్త్రక్తంగా నిర్వహించారు. తదుపరి ప్రత్యేకంగా అలంకరించి ట్రాక్టర్ పై అమ్మవారి ఉత్సవ విగ్రహం ఉంచి మేళతాళాల నడుమ గ్రామంలోని వీధుల్లో అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా జరిపారు. తమ ఇంటి ముందుకు వచ్చిన అమ్మవారికి భక్తులు హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు కొండపావులూరి వెంకట బాబురావు, మోహన్ కుమార్, హేమంత్ కుమార్, తులసీరాం ప్రసాద్, చలసాని మహేష్, వీరమాచనేని మహేష్, గుళ్లపల్లి సుమన్ కుమార్, మూల్పూరి ఉమామహేశ్వరరావు, లింగం వీరభద్రరావు తదితరులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయా డెయిరీ రైతులకు క్షీరబందు, కల్యాణమస్తు, విద్యా దీవెన

హనుమాన్ జంక్షన్ : ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




విజయా డెయిరీ ని విజయపథంలో నిలిపిన వర్గీస్ కురియన్, నందమూరి తారక రామారావు అభినందనీయులని చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. విజయా డెయిరీ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఉదయం హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని కాకులపాడు పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘము నందు వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చలసాని ఆంజనేయులు పాడి రైతుల సమక్షంలో కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయా డెయిరీ లోని పాల రైతులకు అనేక సంక్షేమ పడకాలు అందిస్తున్నామన్నారు. రైతు మరణిస్తే క్షీరబందు పథకం క్రింద 50,000 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందిస్తున్నామన్నారు. కుటుంబం అలాగే ఇంట్లో శుభకార్యం జరిగితే కల్యాణమస్తు పథకం కింద 20,000 వేల రూపాయలు విలువ చేసే బంగారం కాయిన్ అందిస్తున్నామన్నారు. రైతు బిడ్డల చదువు కోసం విద్యా దీవెన పథకం కింద 50,000 వేల రూపాయలు అందిస్తున్నామని చైర్మన్ చలసాని తెలిపారు. ఇంకా రైతుల కోసమే కాకుండా పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం సంచార వాహనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముందుగా సంగమునకు నిరంతరం పాలను సరఫరా చేసిన పాడి రైతుల ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలక వర్గ సభ్యులు , మేనేజర్ మాగంటి హరిబాబు , సూపర్ వైజర్ , వేతన కార్యదర్శి , పాడి రైతులు పాల్గొన్నారు .

# రాజస్థాన్ లో పెన్,జాతీయ మహా సభలు : సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు

హనుమాన్ జంక్షన్ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



' పెన్ 'జర్నలిస్టు సంఘం జాతీయ సమావేశాలు రాజస్థాన్ లోని మౌంట్ అబూలో రెండు రోజులపాటు జరుగుతున్నట్లు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ అమరావతి క్యాపిటల్ రీజియన్ ప్రెసిడెంట్ తాడి రంగారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి17, 18,తేదీలలో రాజస్థాన్ లోని మౌంట్ అబూ లో జరిగే 'పెన్ ' అనుబంధ సంస్థ ఎన్. యు. జె ( ఇండియా ) న్యూఢిల్లీ సంఘ%శీ% జాతీయ సమావేశములకు వెళుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆగ్రా, న్యూ ఢిల్లీ, మధుర , జైపూర్ మరికొన్ని ప్రదేశాలు సందర్శించడం జరుగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి 15 మంది సీనియర్ జర్నలిస్ట్ లు , జర్నలిస్ట్ నాయకులు వెళుతున్నట్లు తాడి రంగారావు తెలిపారు.

# ప్రతి ఇంటికి సోలార్..

ఎంపీడీవో ఎం విశ్వనాథ్

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ప్రతి ఇంటికి సోలార్ పథకం ద్వారా వెలుగులు విరజిల్లాలని అప్పుడే భావితరాలకు విద్యుత్ కొరత లేకుండా ఉంటుందని ఎంపీడీవో ఎం విశ్వనాథ్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురంలో పియ్యం సూర్యా ఘర్ సోలార్ పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి 3 కెవి విద్యుత్ అందేలా సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఆదా అవడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీ కూడా పొందవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఈపిఆర్డి ఎం వెంకటేష్, సర్పంచ్ లక్ష్మణ్ రావు, విద్యుత్ ఏఈ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.




# వేడుకగా ఉయ్యూరు వీరమ్మ కనక చింతయ్యల కళ్యాణ మహోత్సవం

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు లోని ఉయ్యూరు వీరమ్మ, కనక చింత యల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక భజనలతో ఆరాధించారు. సోమవారం రాత్రి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వచ్చి నిప్పుల గుండం తొక్కి ఉయ్యూరు వీరమ్మ కనకచింతలపై భక్తిని చాటుకున్నారు. పూజా కార్యక్రమాలను గ్రామ యాదవ సంఘం కమిటీ పర్యవేక్షించారు.



# గూడెంలో ఘనంగా ఘంటసాల వర్ధంతి

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

స్థానిక వీకర్స్ కాలనీలో ఘంటసాల గానసభ తాడేపల్లిగూడెం నిర్వహిస్తున్న 48 వ వార్షికోత్సవ కార్యక్రమం లో భాగంగా ఘంటసాల విగ్రహం వద్ద పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గానసభ అధ్యక్షులు ఖాసీం మాట్లాడుతూ తెలుగువారి కీర్తి నలుమూలల వ్యాపింప చేసిన ఘనత ఘంటసాల కి దక్కుతుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా శిల్పి దేవికరాణి ఉడయార్ మాట్లాడుతూ సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఘంటసాల గానం ఉంటుందని కొనియాడారు. ఉడయార్, ఇండియన్ ఐడియల్ విన్నర్ నజారుద్దీన్ కి దుశాలువా వేసి, కంకణం తొడిగి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఐడియల్ విన్నర్ నజీరుద్దీన్, ఎస్బిఐ రిటైర్డ్ జనరల్ మేనేజర్ జి కె మూర్తి, అల్లం శంకరరావు, ఎన్ఎస్ఆర్ మూర్తి, ఈవివి సత్యనారాయణ, ఏలూరు నుంచి దుర్గారావు, నాగూర్ తీడా జగదీశ్ ,మన్సూర్ అబ్బులు గోపయ్య, అంజి, బాజీ,సుస్మిత,తదితరులు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



# దివ్యాంగుల పిల్లల్లో మనోధైర్యాన్ని కల్పించండి

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

తాడేపల్లిగూడెం భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రమును తాడేపల్లిగూడెం మండల విద్యాశాఖ అధికారి 2 పి. యం.కె జ్యోతి సందర్శించి భవిత కేంద్రంలో దివ్యాంగుల పిల్లలకు అందిస్తున్న ప్రత్యేక విద్యను పిల్లల సామర్థ్యాలను రికార్డ్స్ ను పరిశీలించి పిల్లల తల్లిదండ్రులతో భవిత కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న సేవలు అడిగి తెలుసుకుని మాట్లాడుతూ సమగ్ర శిక్ష దివ్యాంగుల పిల్లలకు అందిస్తున్న ఉచిత సదుపాయాలను దివ్యాంగుల పిల్ల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం దివ్యాంగుల పిల్లలకు పరీక్షల్లోనూ ఉద్యోగాల్లోనూ రాయితీలు కల్పించిందని దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు పిల్లల్లో లోపాన్ని చూడవద్దని పిల్లలను ప్రోత్సహించి చదువుకునేలా చైతన్యం కల్పించినట్లయితే వారు అన్ని రంగాల్లో రాణించగలుగుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్ కే బాల ఈశ్వరయ్య, ఎం చంద్ర కుమారి, నాగలక్ష్మి, దివ్యాంగుల పిల్ల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# ట్రాక్టర్ను వెనుక నుండి ఢీకొన్న మోటార్ సైకిలిస్ట్.

## తృటిలో తప్పిన ప్రాణాపాయం

ఉండి:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఉండి నుండి ఆకివీడు వైపు వెళ్లే రహదారిలో ఉండి నక్కరాజు గుంట డ్యాం వద్ద ఇసుక మట్టి తీసుకు వెళుతున్న ట్రాక్టర్ అకస్మాత్తుగా నిలుపుదల చేయడంతో వెనుకే వస్తున్న మోటార్ సైకిలిస్టు ట్రాక్టర్ను ఢీకొన్నాడు. దీనికి సంబంధించి స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉండి పడవల రేవులో నివాసం ఉంటున్న బాషా అనే ఉపాధ్యాయుడు మంగళవారం ఉదయం ఆకివీడు మండలం గుమ్ములూరు లో పాఠశాలకు విధుల నిమిత్తం వెళ్తుండగా ఆకివీడు వైపు వెళ్లే ఇసుక మట్టి ట్రాక్టర్ డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేసి రోడ్డుపై నిలిపివేసాడని అది గమనించని బాషా వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొన్నాడని ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించడం వలన తలకు ముఖానికి స్వల్ప గాయాలయ్యాయని వెంటనే స్థానికులు 108 సహాయంతో భీమవరం ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వాహన ప్రయాణంలో హెల్మెట్ విధిగా ధరించాలని లేనిపక్షంలో ఘోర ప్రమాదాలకు గురికాక తప్పదని బాషా హెల్మెట్ ధరించడం వలన ప్రాణాపాయం తప్పి స్వల్ప గాయాలతో బయటపడ్డారని స్థానికులు తెలిపారు.

# ఉమ్మడి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరంను గెలిపించండి.

భీమవరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఉభయగోదావరి జిల్లాల ఉమ్మడి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మద్దతుగా ఎన్డీఏ కూటమి నాయకులు భీమవరం పట్టణం నరసయ్య అగ్రహారం 4,5 వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పట్టభద్రుల ఓటర్లను కలిసి కరపత్రాలు అందజేసి మొదటి ప్రాధాన్యత ఓటును అభ్యర్థించారు. ఈసందర్భంగా ఏపీఐఐసీ చైర్మన్ పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ విజ్ఞానవంతులైన పట్టభద్రులు ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి మద్దతుగా కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరంను గెలిపించాలని కోరారు.పిఏసి చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నిక అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్లుగా నమోదైన యువత నూటికి నూటి శాతం కుటమి అభ్యర్థికి ఓటు వేసే విధంగా కూటమి నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారని పట్టభద్రులందరూ కూడా కుటమికి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్సీ పరిశీలకుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు నియోజవర్గ పరిశీలన కూడా దాసరి ఆంజనేయులు కూటమి నాయకులు మెరగాని నారాయణమ్మ ఇందుకూరి రామలింగరాజు కోళ్ల నాగేశ్వరరావు చెనమల్ల చంద్రశేఖర్ కాగిత సురేంద్ర ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు గంటా త్రిమూర్తులు చల్లబోయిన సుబ్బారావు బొక్కా చంద్రమోహన్ చల్లబోయిన గోవింద్ నేదునూరి గంగాధర్ విన్నకోట వినాయక్ స్థానిక కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గుడ్ లైఫ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## చైర్మన్ రాజేష్ బాబును ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే బడేటి చంటి.

ఏలూరు:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఏలూరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు బడుగు, బలహీన వర్గాల పేదలకు గుడ్ లైఫ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అద్భుతమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి )అన్నారు. మంగళవారం ఏలూరులో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ( చంటి )క్యాంప్ కార్యాలయంలో తనను కలిసిన గుడ్ లైఫ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ తోకల రాజేష్ బాబును తన అనుచరులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు అనంతరం ఆయన రాజేష్ బాబుకు సాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ గుడ్ లైఫ్ పౌండేషన్ సేవా సంస్థ ద్వారా తోకల రాజేష్ బాబు చేస్తున్న సేవలు అభినందనీయమని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన పడుతున్న ఆరాటం తనను ఎంతో ఆకట్టుకుందని ఆయన అన్నారు మునుముందు కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు గుడ్ లైఫ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా రాజేష్ బాబు చేయాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు సేవా సంస్థలకు తాను ఎప్పుడూ తోడ్పాటు అందిస్తానని సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంతోపాటు సేవా సంస్థల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుక్షణం రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని సేవా సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే ఆయన ముందున్న లక్ష్యమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# మద్యం బాటిళ్లు స్వాధీనం కేసు నమోదు.

భీమవరం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

వీరవాసరం మండలం పెరికిపాలెం గ్రామంలో అధిక మద్యం సీసాలు కలిగి ఉన్న తోట రమేష్ అనే అతని వద్ద నుండి 6 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు భీమవరం ఎక్సైజ్ సీఐ కె.బలరామరాజు తెలియజేశారు ఈ దాడుల్లో ఎక్సైజ్ శాఖ ఎస్సై ఉమామహేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు ఆయన తెలిపారు. అధిక మద్యం కలిగి ఉన్న బెల్టు షాపులు నిర్వహించిన సహించేది లేదని చట్టప్రకారం చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు బెల్ట్ షాపుల సమాచారం తెలిసిన వ్యక్తులు ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల గెలుపే లక్ష్యం

## -జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్.

ఆలమూరు( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**





ఈనెలలో జరగనున్న ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆలమూరు మండల జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం మండలం పార్టీ అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య అధ్యక్షతన ఆలమూరులో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థిగా ఉన్న పేరాబత్తుల రాజశేఖర్ భారీ విజయంతో గెలుపొందే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు. గ్రామాలలో ఉన్న పట్టభద్రుల ఓటర్ల వివరాలు సేకరించి వారిని ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో పాల్గొని పేరాబత్తులకు ఓటు వేయించాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో కూటమి పార్టీలతో సమన్వయంతో ముందుకు సాగాలని జనసైనికులకు సూచించారు. పార్టీ కార్యకర్తలకు తాను ఎప్పుడు అండగా నిలుస్తానని బండారు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు. ఆలమూరు జనసేన మండల అధ్యక్షులు సురపరెడ్డి సత్య.చింతలూరు జనసేన నీటి సంఘం అధ్యక్షులు

గారపాటి శ్రీనివాస్ చౌదరి, గారపాటి త్రిమూర్తులు, సలాది జయప్రకాష్ నారాయణ (జెపి), తోట వెంకటేశ్వర్లు, నల్లా వెంకన్న, కొత్తపల్లి నగేష్ నాయుడు, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, అడబాల వీర్రాజు పడాల అమ్మిరాజు, సిరిగినీడి పట్టాభి, చల్లా బాబి,డిపి.రావు, గుత్తుల నాగేశ్వరరావు, శీలం వెంకటరమణ, దేశభక్తుల సత్యనారాయణ, చల్ల వెంకటేశ్వరరావు, దాసి మోహన్, దాసరి వీర పండు, కర్రీ సత్యనారాయణ, సాయిబాబా, సోమశేఖర్, సుబ్రహ్మణ్యం, బలగం శివ, శ్రీపతి వీర వేణి, రాయమ్మ, మండల నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు 43 మంది అభ్యర్థుల నామినేషన్లు

## నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఫిబ్రవరి 13..

ఏలూరు, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

: 1. పేరాబత్తుల రాజశేఖరం(తెలుగుదేశం), 2. కాట్రు నాగబాబు(తెలుగు నవగర్జన), 3. షేక్ హుస్సేన్(రిఫార్మ్ పార్టీ ఆఫి ఇండియా), 4. కట్టా వేణుగోపాలకృష్ణ(స్వతంత్ర అభ్యర్థి), 5. డా. కవల నాగేశ్వరరావు(స్వతంత్ర అభ్యర్థి), 6. కాండ్రేగుల నరసింహం(స్వతంత్ర అభ్యర్థి),7. కాళ్లూరి కృష్ణమోహన్(స్వతంత్ర అభ్యర్థి), 8. కుక్కల గోవిందరాజు(స్వతంత్ర అభ్యర్థి),9. కునుకు హేమాకుమారి(స్వతంత్ర అభ్యర్థి), 10. కైలా లావణ్య(స్వతంత్ర అభ్యర్థి)11. గద్దే విజయలక్ష్మి రాజపూడి(స్వతంత్ర అభ్యర్థి), 12.గౌతం కొల్లు(స్వతంత్ర అభ్యర్థి), 13. చక్రపాణి కోండ్రు(స్వతంత్ర అభ్యర్థి), 14. చిక్కాల దుర్గారావు(స్వతంత్ర అభ్యర్థి), 15. తాళ్లూరి రమేష్(స్వతంత్ర అభ్యర్థి), 16. దత్తాత్రేయ నోరి(స్వతంత్ర అభ్యర్థి), 17. దిడ్ల వీరరాఘవులు(డివి రాఘవులు) (స్వతంత్ర అభ్యర్థి), 18. దుర్గారావు పచ్చిగొళ్ల (స్వతంత్ర అభ్యర్థి)19. దొరబాబు యాళ్ల (స్వతంత్ర అభ్యర్థి)20. నీతిపూడి సత్యనారాయణ(స్వతంత్ర అభ్యర్థి) 21. పినిపే నాగభూషణవర్మ (స్వతంత్ర అభ్యర్థి)22. పిప్పళ్ల సుప్రజ(స్వతంత్ర అభ్యర్థి), 23. పిల్లంగోళ్ల లీలా నగేష్(స్వతంత్ర అభ్యర్థి), 24. పేపకాయల రాజేంద్ర(శుభ) (స్వతంత్ర అభ్యర్థి). 25. పేరాబత్తుల సత్యవాణి(స్వతంత్ర అభ్యర్థి), 26. బాలాజీ గుండుమోలు(స్వతంత్ర అభ్యర్థి), 27. బొడ్డు శ్రీనివాసరావు(స్వతంత్ర అభ్యర్థి),28. బొమ్మనబోయిన విఎస్ఆర్ మూర్తి(స్వతంత్ర అభ్యర్థి), 29. బొమ్మిడి సన్నిరాజ్(స్వతంత్ర అభ్యర్థి), 30. బండారు రామమోహన్ రావు(స్వతంత్ర అభ్యర్థి), 31. భీమేశ్వరరావు చిక్కా(స్వతంత్ర అభ్యర్థి), 32. మాకే దేవిప్రసాద్(స్వతంత్ర అభ్యర్థి), 33. మెర్ల శాస్త్రులు(స్వతంత్ర అభ్యర్థి), 34. మోకాన అంబేద్కర్(స్వతంత్ర అభ్యర్థి), 35. రాజపూడి(స్వతంత్ర అభ్యర్థి), 36. జెటి రామారావు(స్వతంత్ర అభ్యర్థి), 37. రేవులగడ్డ మఖేష్ బాబు(స్వతంత్ర అభ్యర్థి), 38. వానపల్లి శివగణేష్(స్వతంత్ర అభ్యర్థి), 39. యం.శ్రీనివాసరావు(స్వతంత్ర అభ్యర్థి), 40. శ్రీనివాస్ విష్ణువర్ఘుల(స్వతంత్ర అభ్యర్థి), 41. సత్తిరాజు స్వామి(స్వతంత్ర అభ్యర్థి), 42. జి.వి. సుందర్(స్వతంత్ర అభ్యర్థి)43. హాసన్ షరీఫ్.

# కోనసీమ జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చెయ్యండి

## కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి(ఇండిపెండెంట్ ఛార్జ్) జయంత్ చౌదరి ని కోరిన మంత్రి గంటి హరీష్ మాధుర్

ఢిల్లీ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



డా. బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాతో సహా, రాష్ట్రంలో వివిధ విద్య, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుపై చర్చించేందుకు, కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి(ఇండిపెండెంట్ ఛార్జ్) శ్రీ జయంత్ చౌదరిని కలిసిన వినతి పత్రం ఇచ్చిన మంత్రి గంటి హరీష్ మాధుర్ కొత్తగా ఏర్పాటైన కోనసీమ జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని వారిని కోరాను.అదే సమయంలో తక్షణమే జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని వినతిపత్రం అందించాను. ఐటీఐ కాలేజీల ఆధునికీకరణ త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులు పారిశ్రామిక అవసరాలకు తగిన నైపుణ్యాలను పెంచుకునేలా తయారు చేయాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నైపుణ్యాభివృద్ధి, విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు పెంపొందించాల్సిన అంశాన్ని ప్రస్తావించారు. వినతులు, విజ్ఞప్తులు సావధానంగా విన్న మంత్రి అన్ని విషయాలకు సానుకూలంగా స్పందించారు.

# పలనాడు జ్యోతి కేలండర్ ఆవిష్కరించిన కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ నందు మంగళవారం నాడు పలనాడు జ్యోతి క్యాలెండర్ 2025 ను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతుల మీదుగా జిల్లా స్టాప్ రిపోర్టర్ పి.నాగ శ్రీనివాస్, కొత్తపేట నియోజకవర్గం పలనాడు జ్యోతి ఇంచార్జ్ పి.సురేష్ గౌడ్ ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలనాడు జ్యోతి రిపోర్టింగ్ లో వచ్చే న్యూస్ చాలా బాగుంటుందని, ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి,అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. పలనాడు జ్యోతి దినపత్రిక తక్కువ కాలంలో ఎక్కువ ప్రాచుర్యం పొందిందని ఇంకా దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో సీనియర్ పాత్రికేయులు సూరపరెడ్డి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు - కలెక్టర్ మహేష్ కుమార్

## వ్యవసాయం,ఇరిగేషన్, డ్రైయిన్స్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం

అమలాపురం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**





రబీ సాగులో సాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అమలాపురం కలెక్టరేట్ లో వ్యవసాయం,ఇరిగేషన్, డ్రెయిన్స్ అధికారులతో కలెక్టర్ సమావేశమై క్షేత్రస్థాయిలో రబీ సాగులో రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అల్లవరం, ఉప్పలగుప్తం,మామిడికుదురు, ముమ్మిడివరం మండలాల్లో శివారు భూముల్లో సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. వ్యవసాయం ఇరిగేషన్ రైన్స్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి వినియోగదారుల సంఘాల సభ్యులతో సమావేశమై ఏ ఏ ప్రాంతాల్లో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారో గుర్తించాలన్నారు. ప్రస్తుతం వంతుల విధానంలో సాగునీరు అందిస్తున్నామని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్కు వివరించారు.వంతుల విధానం లో భాగం గా ఏ ఏ ప్రాంతాలలో ఎప్పుడెప్పుడు సాగునీరు అందుతుందో రైతులకు ముందస్తుగానే సమాచారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ , ఇరిగేషన్ అధికారులు సమన్వయం చేసుకొని రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో సాగునీటి సరఫరా లో తలెత్తుతున్న ఇబ్బందులను గుర్తించి ఫిబ్రవరి 13 లోపు క్రాస్బండ్లు ఏర్పాటు అవసరం ఉన్న డ్రెయిన్లు,కాలువల వివరాలను సమర్పించాలన్నారు. అవసరమైన చోట్ల క్రాస్ బండ్లు ఏర్పాటు చేసి సాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు,ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి శ్రీనివాసరావు, డ్రైన్స్ డిఈఈ కిషోర్, వ్యవసాయం, ఇరిగేషన్, డ్రైన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్కి మద్దతుగా యువ నాయకులు బండారు సంజీవ్

ఆత్రేయపురం

( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గారికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యువ నాయకులు బండారు సంజీవ్

# తెట్టు శ్రీ పాలేటి గంగమ్మ తల్లి దేవస్థానంకు..

## రూ.1,00,116 విలువగల రేకులు వితరణ..

## దాతలను అభినందించిన ఆలయ ధర్మకర్త పూజారి అంజి..





మదనపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
చింతమాకులపల్లె వాస్తవ్యులు శిద్ధల ఈశ్వరమ్మ,శివారెడ్డి వీరి కుమారుడు,కోడలు ప్రదీప్ రెడ్డి, శిద్ధలపుష్పాంజలి తెట్టు పాలేటి గంగమ్మ దేవస్థానంకు వితరణ చేశారు.భోజనశాల నిర్మాణం కొరకు రేకులు,,వాటికి కావలసిన వస్తువులు ఆలయ ధర్మకర్త పూజారి అంజికి కొని ఇచ్చారు. వీటి విలువ రూ 1,00,116 విలువ చేస్తుందని ఆలయ ధర్మకర్త పేర్కొన్నారు.వీటిని అమ్మవారి భక్తులందరికీ ఉపయోగపడేలా నిర్మించాలని కోరడం జరిగింది. వీరి కుటుంబానికి అమ్మవారి కృపాకటాక్షములు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

# కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు-ఎస్సై రవికుమార్



రామసముద్రం **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తున్న నిందుతున్ని ఎస్సై జి. రవికుమార్ మరియు పోలీస్ సిబ్బంది అరెస్ట్ చేశారు, అరెస్ట్ అయిన నిందుతున్ని నుంచి కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని నిందితున్ని అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు, వారి కథనం మేరకు వివరాలు ములభాగల్ తాలుక గూకుంట గ్రామానికి చెందిన బాలరాజు వయస్సు 45 కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా టెట్రా ఫ్యాకెట్లు కర్ణాటక మద్యం ప్యాకెట్లను అమ్మ కానికి అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందిదన్నారు, వెంటనే ఎస్సై రవికుమార్ మరియు పోలీస్ సిబ్బంది వెళ్లి అతని నుంచి కర్ణాటక మద్యం 48ప్యాకేట్లను మద్యం విలువ 1930 సీజ్ చేసి నిందుతున్ని పోలీస్ స్టేషన్ తరలించి విచారణ అనంతరం అతని పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసామని ఎస్సై జి. రవికుమార్ తెలిపారు.ఎస్సై మాట్లాడుతూ కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు,

# పూలంగి సేవ అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు.



రామసముద్రం **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వేడుకలలో భాగంగా 8వ రోజు ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారధి బటర్,కులశేఖర్ బటర్,ఉదయం శ్రీ వారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి అంగరంగ వైభవంగా స్వామివారికి అభిషేకాలు,అర్చనలు, నిర్వహించి పూలంగి సేవ అలంకరణ లో భక్తులకు ఉంజల సేవ నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.స్వామివారిని చూసేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారిని దర్శనం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.పూలంగి సేవ రమణప్ప వారి కుమారులు ఉదయ్ శంకర్,లక్ష్మి కాంత్ ఆధ్వర్యంలో పూలంగి సేవ ఘనంగా నిర్వహించారు.రాత్రి కళ్యానోత్సవం కీ"శే"వై రామచంద్రయ్య శెట్టి జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాసులు శెట్టి %ఃు% కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో కళ్యానోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద రాత్రి మట్లవారిపల్లె గ్రామస్థులచే నాటకం కార్యక్రమం నిర్వహించారు.

# తంబళ్లపల్లి నియోజకవర్గ ప్రజా నాయకుడు..

# స్వర్గీయ గుడిపల్లి నరసింహారెడ్డి..

### 40 ఏళ్ళు అవుతున్న ఇప్పటికీ నరసింహారెడ్డి..

### సేవలను తలుచుకుంటున్న అన్నగారిపల్లి ప్రజలు..

## ఆయన తనయుడుగా జయ సింహారెడ్డి రాజకీయాల్లో కొనసాగింపు.





### పెద్దిరెడ్డి కుటుంబానికి వీర విధేయుడుగా గుర్తింపు..

### ఈయన సేవలను గుర్తించి ఇటీవలే వైఎస్ఆర్సిపి..

### జిల్లా అధికార ప్రతినిధిగా జయసింహారెడ్డి నియామకం..




మదనపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిన అన్నగారిపల్లి ప్రజా నాయకుడు గుడిపల్లి నరసింహారెడ్డి. ఈయన 1982లో రైతు రైతు కూలి సమన్వయ సంఘం ఏర్పాటుచేసి సంఘం ప్రెసిడెంట్ గా కొనసాగారు. పెత్తందారులు,ఫ్యాక్షన్ కోరల నుంచి ప్రజల్ని కాపాడుకుంటూ అన్నా అంటే నేనున్నా అని పలికిన రైతు నాయకుడు గుడిపల్లి నరసింహారెడ్డి. ఈయన చేసిన సేవలు అన్ని, ఇన్ని కావు. రైతులు,ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి ప్రజలకు అండగా నిలిచారు. ఎవరికి ఏ కష్టం, నష్టం వచ్చినా నేనున్నానని ధైర్యం చెప్పిన వ్యక్తి గుడిపల్లి నరసింహారెడ్డి. వందలాది కుటుంబాలను ఆదుకుంటూ ఫ్యాక్షన్ నుండి వాళ్లని కాపాడుకుంటూ తను నమ్ముకున్న వారిని,చుట్టుపక్కల గ్రామాల ప్రజలను కలుపుకుంటూ ముందుకు సాగే వారు. మాజీ ఎమ్మెల్యే కలిచర్ల ప్రభాకర్ రెడ్డి కుటుంబంతో నరసింహారెడ్డి కుటుంబానికి ఎంతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. కలిచర్ల కుటుంబానికి నరసింహారెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉండేవారు. కలిచర్ల ప్రభాకర్ రెడ్డి ఈయనకు మంచి మిత్రుడు. అందువల్ల ఈయన ఎక్కువగా ప్రభాకర్ రెడ్డితో సన్నిహితంగా ఉండి ఆ గ్రామాలకు, నమ్ముకున్న కుటుంబాలకు సేవ చేస్తూ ఫ్యాక్షన్ నీడల నుంచి ప్రజలకు అండగా ఉండేవారు. అప్పట్లో ఎక్కువగా పెత్తందారులు,సంఘ విద్రోహశక్తులు కలిసి రాజకీయ హత్యలు ఎన్నో చేశారు.రైతుల పంట పొలాల్లో నిద్రిస్తున్నప్పుడు మామూలు ఇవ్వకపోతే చంపేసేవారు. రైతులను బెదిరించి వాళ్ళ కాళ్ళు మొక్కుతూ బ్రతకాలి, లేదా కప్పం కట్టాలి, లేదా చంపేసేవారు. అనేకమందిని పొలాల్లో చంపి వేశారు. కొందరిని బస్సులో హత్య చేశారు. అనేకమందిని వారి ఇంటి వద్దే హతమార్చడం జరిగింది. ఇలా ఉన్న సమయంలో ప్రజలు భయభ్రాంతుల్లో ఉండేవారు. ఈ ప్రాంతాన్ని నేనున్నానంటూ నరసింహారెడ్డి ముందుకు వచ్చి రైతులు, ప్రజలను కాపాడుకుంటూ వచ్చారు. రాజకీయ అండదండలతో సంరక్షిస్తున్న నరసింహారెడ్డి ఉంటే ఇంకా మా ఆటలు చెల్లవు, ఇక దోపిడీలు జరగవు,మా హత్యాకాండలు జరగవు అని 1985లో మదనపల్లి మల్లికార్జున సర్కిల్ వద్ద బాంబులు వేసి కాల్చి చంపేశారు. నరసింహారెడ్డి మృతితో ఆ ప్రాంత ప్రజలు, రైతులు తీవ్ర దుఃఖ సాగరంలో మునిగారు. నరసింహారెడ్డి మృతి చెంది 40 ఏళ్ళు గడుస్తున్న ఇప్పటికీ నరసింహారెడ్డి ధైర్య సాహసాన్ని, సేవా గుణాన్ని తంబళ్ల పల్లి ప్రజలు స్మరించుకుంటున్నారు.
నరసింహారెడ్డి తనయుడిగా జయసింహారెడ్డి.
తంబళ్లపల్లి నియోజకవర్గ రాజకీయాల్లో కొనసాగింపు..
పెద్దిరెడ్డి కుటుంబానికి వీర విధేయుడిగా గుర్తింపు.
స్వర్గీయ గుడిపల్లి నరసింహారెడ్డి కుమారుడు జయసింహారెడ్డి ప్రస్తుతం తంబళ్లపల్లి నియోజకవర్గంలో ప్రముఖ రాజకీయ నాయకుడిగా కొనసాగుతున్నారు. నియోజకవర్గంలో మంచి పట్టు ఉన్న, బలమైన నేతగా ఎదుగుతున్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి లకు వీర విధేయుడుగా ఉంటున్నారు. నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్త, నిరుపేదలు, రైతులకు అండగా నిలుస్తున్నారు. వారికి ఏ కష్టం వచ్చినా తన తండ్రి నరసింహారెడ్డి లాగే నేనున్నానంటూ వారికి చేతనైన సహాయం అందిస్తున్నారు. జయసింహారెడ్డి సేవలను గుర్తించి ఇటీవల వైఎస్ఆర్సిపి అధిష్టానం కీలకమైన బాధ్యతలు అప్పగించింది. అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధిగా నియమించింది. నిత్యం తంబళ్లపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కారం చేసేలా జయసింహారెడ్డి కృషి చేస్తున్నారు.

# మండల కేంద్రంలో మాల మహానాడు నాయకుడు అంబరీష్ పుట్టినరోజు వేడుకలు



రామసముద్రం, **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
మండలంలోని ఎలవా నెల్లూరు గ్రామపంచాయతీ, గజ్జిగంగనపల్లి గ్రామానికి చెందిన,మరియు మదనపల్లి నియోజకవర్గం మాల మహానాడు నాయకుడు, నియోజకవర్గ బీసీ నాయకులు దొడ్డిపల్లి ఆనంద్ ప్రియ శిష్యుడుగా పేరు పొందిన టి. అంబరీష్ 39వ పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు వేడుకలను వైసీపీ మండల కన్వీనర్ కేశవరెడ్డి, దర్శన్ గౌడ్, సిహెచ్ రామచంద్రారెడ్డి, సిహెచ్ ప్రకాష్, ఎంపీపీ కుసుమకుమారి, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, రాధారెడ్డి, తిమ్మారెడ్డి, గెవన్న,సర్దార్ భాష, భాస్కర్, రెడ్డప్ప,ఆధ్వర్యంలో రామసముద్రంలో పుట్టినరోజు వేడుకలు జరుపబడునని అంబరీష్ తెలిపారు. కావున మండల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు.

# నన్ను ఎందుకు తొలగించారు ప్రస్తుత ఏపీఎం సమాధానం చెప్పాలి: తిరంశెట్టి చిన్ని

## పత్రికా ముఖంగా న్యాయం కోసం పోరాడుతాను

యు కొత్తపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మండలం నాకు జరిగిన అన్యాయాన్ని తెలుసుకోండి ఒక చెల్లిగా ఒక అక్కగా భావించి నాకు అందరూ సహకరించండి నేను అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను..ఇదే విషయం మీ కుటుంబ సభ్యుల్లో జరిగితే మీరు ఊరుకుంటారా .. ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన దానిని అటువంటిది నన్ని ఇలా తొలగించడం అధికారులకు ఏమైనా న్యాయంగా ఉందా!!! నా పరిస్థితి మరొక స్త్రీకి జరగకుండా నాకు అండగా ఉండండి త్వరలోనే ఏపిఎం ఆఫీస్ ముందు పోలీసువారి సహకారంతో నేను ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. పోరాడుతారు నేను పెళ్లి అయిన దగ్గర నుండి ఉప్పాడ 2 వివో ఏ గా విధులు నిర్వహించాను. నా కుటుంబ సభ్యుల అండతో 16 నెలలు పాటు నేను నా కర్తవ్యాన్ని నిర్వహించాను. అయినప్పటికీ నన్ను కావాలని తొలగించారు అధికారి ఎందుకు తొలగించారు ఏ పాపం చేశాను ఈ 16 నెలలు నాకు గౌరవ వేతనం ఇవ్వలేదు.. ప్రభుత్వం నుండి నాకు ఏ విధమైన సహాయం అందలేదు నేను తప్పు చేస్తే అడగండి గర్భిణిగా తర్వాత కాన్పు అయిన తర్వాత నా ఇద్దరూ చిన్న పిల్లలతో ఉద్యోగం నిర్వహించాను. ప్రతి ఒక్క అధికారిని వేడుకుంటున్నాను నన్ను ఎందుకు తొలగించారు సమాధానం చెప్పండి . ఒక స్త్రీకి అన్యాయం జరిగితే ఇదేనా సమాజం ఎన్నోసార్లు పత్రికా ముఖంగా వేడుకున్నాను. మీ అందరికీ నాపై జాలి లేదా... 16 నెలలపాటు జీతం ఇవ్వలేదంటే నెలకి పది వేలు రూపాయలు చూసుకున్న 16 నెలలు ఒక లక్ష 60 వేల రూపాయలు నాకు గౌరవ వేతనం ఇవ్వాలి ఈ నగదు ఎవరిస్తారు... అయ్యా ఏపిఎం తౌడు దీనిపై మీరు స్పందించి నాకు రావలసిన బకాయి నగదును ఇప్పించండి నా ఇద్దరు చిన్నారుల పోషణ ఎలా మండలంలో అధికారులు వస్తూ పోతుంటారు విధి నిర్వహణలో మేము తప్పు చేస్తే దండించే అధికారం మీకు ఉంది.. అటువంటిది ఏ జీతం తీసుకోకుండా 16 నెలలు మీ ఆఫీస్ కి సేవ చేశాను మరి నా పరిస్థితి ఏమిటి? మీరే చెప్పాలి..నావు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాను ఒక స్త్రీకి అన్యాయం జరిగితే అధికారులు అండగా ఉంటారని భావిస్తున్నాను. ఇప్పటికైనా నన్ను అర్థం చేసుకోండి మంచి ఏదో చెడ్డ ఏదో ఆలోచించుకొని నాకు సరైన న్యాయం చేయాలని ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నాను అన్నారు బాధితురాలు తిరం శెట్టి చిన్ని..

# పీఎంఎంఎస్ఏ తో మాతృ శిశు మరణాలు నిర్మూలన సాధ్యం

ఆలమూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మాతృత్వ, శిశు మరణాల నివారణకు, చిన్నారుల మెరుగైన ఆరోగ్య సంరక్షణను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ (పీఎంఎంఎస్ఏ) పథకం విశేషంగా దోహదపడుతుందని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్సీ వైద్యాధికారులు డి,సువర్చలాదేవి, డి.సాయి కిషోర్ అన్నారు. పీఎంఎంఎస్ఏ పథకంలో భాగంగా ఆయా పీహెచ్సీలో మంగళవారం నిర్వహించిన పీఎంఎంఎస్ఏ శిబిరంలో సుమారు 113 మంది బాలింతలు, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బాలింతలు, గర్భిణులకు అందిస్తున్న సేవలను, తీసుకోవలసిన జాగ్రత్తలను ఆరోగ్య, అంగన్వాడీ, ఆశ సిబ్బంది వివరించారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా బాలింతలు, గర్భిణులకు ప్రతి నెలా రెండవ వారం నిర్వహిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణులు సుఖ ప్రసవాలు జరిగే విధంగా కృషి చేస్తున్న పీహెచ్సీల సేవలను ప్రజలకు తెలియజేయాలని వైద్యారోగ్య సిబ్బందికి వారు సూచించారు. అనంతరం గర్భిణులకు బలవర్థక ఓషధాలను అందజేశారు.

**కుష్ఠువ్యాధిగ్రస్తులకు పరీక్షలు**

మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం కుష్టువ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. డీపీఎంఓ కె.వెంకటేశ్వరరావు నేతృత్వంలో వైద్యారోగ్య సిబ్బంది కుష్టువ్యాధిగ్రస్తులకు వైద్య సేవలను అందించి ఉచితంగా మందులను అందజేశారు. కుష్టువ్యాధి నివారణకు అధునాతనమైన ఎం%ఎ%ాటీ చికిత్స ఆందుబాటులోకి వచ్చినందున రోగులెవ్వరూ అధైర్య పడవద్దని వైద్యాదికారులు సువర్చలాదేవి, సాయికిషోర్ సూచించారు.ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఏవివి,రాజా, బి.సూర్యనారాయణ, సూపర్వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, పి,ఉమ, ఆర్.బాలామణి పాల్గొన్నారు.

# యాక్ట్ 1/70 మార్చే ఎలాంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు

## 1/70 యాక్ట్ ను పరిరక్షిస్తాం.

**ఆదివాసి చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.**



కొయ్యూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

జీవో నెంబర్ 3 ను తీసుకువచ్చి గిరిజనులకు గిరిజన ప్రాంతాల్లో 100% ఉద్యోగాలు కల్పనకు తీసుకొచ్చిన జీవో ఈ జీవో గత ప్రభుత్వంలో రద్దు అయ్యింది. ఈ జివో ను పునరుద్ధరణ చేసి గిరిజనులకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు హామి ఇచ్చారు. గిరిజనుల ఆత్మగౌరవం, చట్టాలను గౌరవిస్తామని కూటమి ప్రభుత్వం లో గిరిజనులకు హాని తలపెట్టే ఏ పని చేయమని ముఖ్యమంత్రి హామి ఇచ్చారు. కావున గిరిజన సోదరులు అందరూ ఆలోచన చేయాలని, ఆందోళన చేందవద్దు అని తెలియజేస్తున్నాను. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది అని తెలియజేస్తున్నాను.

# ఈ-శ్రమ్ తో బహుళ ప్రయోజనాలు

## కార్మికశాఖాధికారి నాగ మల్లేశ్వరరావు

ఆలమూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



అనంఘటిత రంగాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉపాధి పథకాలను చేరువ చేసేందుకు కేంద్రం తీసుకొచ్చిన పథకం ఈ-శ్రమ్. ఇందులో నమోదు చేసుకుంటే అనేక ప్రయోజనాలు ఉంటాయని మండపేట సహాయ కార్మిక అధికారి కాశీ నాగమల్లేశ్వరరావు సూచించారు. ఆలమూరులో మంగళవారం పలు ఇటుకబట్టీలను పరిశీలించి అక్కడ పనిచేస్తున్న కార్మికులతో ఆయన మాట్లాడారు. అనంతరం ఇటుక బట్టీల వద్ద రికార్డులను పరిశీలించారు.రికార్డులలో ఉన్న లోపాలను సవరించుకోవాలని యజమానులకు ఆయన సూచించారు ఎవరూ చదువుకునే పిల్లలను పనిలో పెట్టుకోవద్దని తెలిపారు. ఎవరైనా బాలలు పని కావాలని వచ్చినా, తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలను పనిలో చేర్పించడానికి చూసినా యజమానులు వారికి పని ఇవ్వకుండా వెంటనే తనకు సమాచారం అందించాలన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని అయితే అవగాహన లేక కార్మికులు ప్రయోజనాలు పొందడంలో విఫలమవుతున్నారన్నారు. కార్మికులు యజమానులు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని, నమోదు చేయించుకోవాలని సూచించారు.

# అయ్యన్నకు లేని నిబంధనలు ఆదివాసీలకా?:ఆదివాసీ జెఎసి


కొయ్యూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



అయ్యన్నకు లేని నిబంధనలు ఆదివాసీలకా అని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఎసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆదివాసీలను అవమాన పరుస్తూ,ఆదివాసీల భూముల రక్షణ కౌవశమైన 1/70 భూబదాలయింపు నిషేధచట్టాన్ని సవరించాలన్నారు,ఆయన వ్యాఖ్యలు సమర్ధనీయమేనని కొంతమంది ఆదివాసేతరులు బహిరంగంగా మాట్లాడితే లేని నిబంధనలు,ఆదివాసీలు రాష్ట్ర వ్యాప్త ఏజెన్సీ బంద్ ప్రకటిస్తే రాష్ట్రంలో ఎన్నికల నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్)అమలులో ఉందని,కోడ్ ని ఉల్లంఘిస్తే కేసులు పెడతామని పోలీసులు బంద్ నిర్వహులకు నోటీసులు ఇచ్చి భయపెట్టడం సమంజసం కాదని,ఈ దేశ మూలవాసులైనా ఆదివాసీలమీద,ఆదివాసీల చట్టాల మీద నోరు పారేసుకున్న అయ్యన్న పాత్రుడు మీద సుమోటా గా కేసు పెట్టండని పోలీసులకు రాజబాబు సూచించారు.

# గొండు పాలెం లో ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థం.





కె.కోటపాడు: ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మండలంలో గోండు పాలెం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను మరియు శ్రీ అభయాంజనేయ స్వామి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా మహిళల కోలాటం పోటీలు నిర్వహించారు. అదేవిధంగా వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలను కూడా నిర్వహించారు. అనంతరం పలు సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## జన సైనికులకు బండారు శ్రీనివాస్ పిలుపు

ఆలమూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఉభయ గోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించుకోవడం ద్వారా యువతకు భరోసా ఏర్పడుతుందని కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన మండల స్థాయి జనసేన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రజల ఆదరాభిమానాలను విశేషంగా పొందుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. గ్రాడ్యుయేట్ల సమస్యలను, యువత ఆశలను శాసనమండలిలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం వినిపిస్తారని బండారు శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. కూటమి నాయకులు ఏ విధమైన భేదాభిప్రాయాలు ప్రదర్శించకుండా ఒకరినొకరు సమన్వయం చేసుకుంటూ ప్రతి గ్రామంలోనూ ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసుకొని, వారితో మాట్లాడి, కూటమి అభ్యర్థికి ఓట్లు పడేలాగా చూడాలన్నారు. జనసేన నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు. నేడు దేశవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ పనితీరుకి మంచి ప్రతిస్పందన వస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ పేరు మారుమ్రోగుతుందని ఇదే ఆయన పనితీరుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. భవిష్యత్తు అంతా జనసేనదే అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూరపరెడ్డి సత్య, సలాది జయప్రకాష్ నారాయణ, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, నల్లా వెంకన్న, తోట వెంకటేశ్వరరావు, గారపాటి శ్రీనివాస్ చౌదరి, గారపాటి త్రిమూర్తులు, కొత్తపల్లి నగేష్, పడాల అమ్మిరాజు,గుత్తుల నాగేశ్వరరావు, సిరిగినేడి పట్టాభి, చల్లా బాబి, చల్లా వెంకటేశ్వరరావు, శీలం వెంకటరమణ, దేశాబత్తుల సత్యనారాయణ, దాసరి వీర పండు, మండల నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు

# మాతృమూర్తి వర్ధంతిన పలు సేవా కార్యక్రమాలు

ఏలేశ్వరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మార్స్ కంప్యూటర్స్ అధినేత అడపా దుర్గారావు మాతృమూర్తి 8వ వర్ధంతి పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు చేశారు.దుర్గారావు తల్లి జ్ఞాపకార్ధం ఏలేశ్వరం పట్టణంలో బాలల,బాలికలు వసతి గృహంలో విద్యార్థులకు చాపలు పంపిణీ చేశారు.లింగంపర్తి గ్రామానికి చెందిన విశ్వహిందూ పరిషత్ ప్రచారకర్త వీర భద్రరావు అప్పలరాజు దంపతుల కుటుంబానికి 25కేజీల బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో కోరాడ రాజు,హాస్టల్ వారెన్స్ సిద్ధాంతపు నూకరాజు, పోతుబంది దేవతయ్య, ఉడతల రమణారావు తదితరులు పాల్గొన్నారు.

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.